జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 114 | బుధవారం 17 సెప్టెంబరు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## మోదీ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

2 లో



సెప్టెంబరు16(సందేశం టైమ్స్) :ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అతిపెద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. 378కి పైగా వివిధ ప్రదేశాలలో మెగా రక్తదానం జరిగింది. తేరాపంత్ యువక్ పరిషత్

## రెండు కాళ్లు కోల్పోయిన విద్యార్థికి సీఎం రేవంత్ రెడ్డి అండ

2 లో



సెప్టెంబరు16(సందేశం టైమ్స్) :వరంగల్ జిల్లా దామెర మండలం పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ అనే విద్యార్థి, ఐఐటీ సాధించాలనే లక్ష్యంతో రాజస్థాన్‌లో శిక్షణకు వెళ్తుండగా, గుర్తుతెలియని దుండగులు దాడి చేసి రైలు నుంచి తోసేయడంతో రెండు కాళ్లు కోల్పోయాడు.

## బతుకమ్మ సంబరాలపై మంత్రి జూపల్లి సమీక్ష



సెప్టెంబరు16(సందేశం టైమ్స్) :టూరిజం ప్లాజాలో తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా,

## కేటీఆర్‌పై కుట్ర జరుగుతోంది.. సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్,సెప్టెంబరు16 (సందేశం టైమ్స్) : తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే, ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కుట్ర జరుగుతోందని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత రాజకీయాలు తీవ్రంగా ముదిరాయని అన్నారు.సీనియర్ నేత కుట్ర కేసీఆర్ తర్వాత పార్టీ పగ్గాలు అందుకోవాలనే ఆశతో ఉన్న ఒక సీనియర్ నేత, కేటీఆర్‌ను రాజకీయంగా పక్కకు నెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ కుట్రకు కేంద్రంలో బీజేపీ నాయకులు మద్దతుగా ఉన్నారని సామ రామ్మోహన్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

మిగతా 2లో...

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం..

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం




హైదరాబాద్,సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యం లోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో

మిగతా 2లో...

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రోజుకో కొత్త ట్విస్ట్




2 లో

హైదరాబాద్,సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్‌లో రాజకీయం రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. తాజా ఈ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బరిలో దిగుతున్నట్లు తెలుస్తోంది. బీసీ నినాదానంతో ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని సమాచారం. అలాగే ఈ ఉప ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

## మ్యాక్సివిజన్ ఆస్పత్రిని ప్రారంభించిన రఘురామకృష్ణం రాజు



హైదరాబాద్,సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ హైదరాబాద్‌లోని కొంపల్లి ప్రాంతంలో 13వ బ్రాంచ్‌ను ప్రారంభించింది. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, కో –చైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రఘురామ.. హైదరాబాద్ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు కొత్త మైలురాయి ఈ ఆస్పత్రి అని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి కేంద్రాన్ని ప్రారంభించడంచ చాలా సంతోషంగా ఉందని చెప్పారు.నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి ప్రాంతంలో మాక్సివిజన్ 13వ కేంద్రాన్ని ప్రారంభించడం.. ప్రజా సంక్షేమం, ప్రగతిశీల వైద్య సేవలపట్ల లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. కంటి ఆరోగ్యం మొత్తం శ్రేయస్సులో కీలకమైన అంశంగా పేర్కొన్నారు రఘురామ. అధిక నాణ్యత కలిగిన వైద్య సదుపాయాలను స్థానికంగా మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలనే మాక్సివిజన్ నిర్ణయం వేలాది మంది జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుందన్నారు. అత్యాధునిక సౌకర్యాలు, నిపుణుల బృందాలు, రోగికి ప్రాధాన్యత అనే సిద్ధాంతంతో, భారతీయ ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రమాణాలను మాక్సివిజన్ పెంచుతూనే ఉందని చెప్పుకొచ్చారు రఘురామ. ఈ హాస్పిటల్ సెంటర్ ప్రారంభోత్సవం నేపథ్యంలో డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, ఆస్పత్రి బృందానికి రఘురామకృష్ణం రాజు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ రైతు సంక్షేమం దేశం మొత్తానికి ఆదర్శం: తుమ్మల

ఢిల్లీ, సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : రైతులందరికీ ఉపయోగపడే విధంగా స్కీములన్నిటిని ఒకే గొడుగు కిందకు కేంద్ర ప్రభుత్వం తీసుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఇవాళ(మంగళవారం) నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ – 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు.



2 లో

పామాయిల్ సాగులో తెలంగాణ ముందంజ

ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు లేదని తెలిపారు.

## కాంగ్రెస్ మోసాన్ని వివరించడంలో మేం విఫలమయ్యాం:కేటీఆర్




2 లో

## పాలేరులో పొంగులేటి ఎలా గెలుస్తాడో చూస్తా - KTR



సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : భద్రాద్రి జిల్లా కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చురకలు అంటించారు. గత ఏడాది దీపావళికి పొంగులేటి పెద్ద బాంబులు పేలుస్తారని ప్రచారం జరిగిందని, కానీ ఫలితం ఏమీ కనిపించలేదని ఎద్దేవా చేశారు. "మళ్లీ ఈ ఏడాది దీపావళి వచ్చింది, ఇంకా బాంబులు ఎక్కడ?" అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

పొంగులేటి గెలుపుపై కేటీఆర్ సవాల్

కేటీఆర్ మాట్లాడుతూ.. "అడ్డిమారి గుడ్డి దెబ్బలా గెలిచి ఇప్పుడు బిల్డప్ కొడుతున్నారు" అని పొంగులేటిని విమర్శించారు. స్థానిక పరిస్థితుల వలన ఒక్కసారిగా గెలిచిన విజయాన్ని పెద్ద విజయంగా చూపించుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దామని సవాల్ విసిరారు.

రాజకీయ వాతావరణంలో కొత్త చర్చ

మిగతా 2లో...

## ప్రభుత్వ సలహాదారుగా NVS రెడ్డిపుస్తక సమీక్షలు



సెప్టెంబరు16(సందేశం టైమ్స్) : తెలంగాణలో కీలక పరిపాలన మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నలుగురు అధికారులను బదిలీ చేస్తూ కొత్త బాధ్యతలను అప్పగించింది.

మిగతా 2లో...

## మోదీ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

నుంచి సుమారు 1500 మంది వాలంటీర్లు, జాతీయ సేవా పథకం నుంచి 500 మందికి పైగా వాలంటీర్లు ఈ శిబిరంలో సహాయం అందించారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ వ్యాప్తంగా 56,265 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

## రెండు కాళ్లు కోల్పోయిన విద్యార్థికి సీఎం రేవంత్ రెడ్డి అండ

ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానవతా దృక్పథంతో స్పందించి, రాహుల్‌కు అధునాతన కృత్రిమ కాళ్లు అమర్చేలా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు 10 లక్షలకు పైగా వెచ్చించి నిమ్స్ ఆసుపత్రిలో రాహుల్‌కు కృత్రిమ కాళ్లు అమర్చారు. ప్రస్తుతం రాహుల్ సంపూర్ణంగా కోలుకుని ఆత్మవిశ్వాసంతో నడుస్తున్నాడు. ముఖ్యమంత్రి చూపిన దాతృత్వానికి రాహుల్, అతని కుటుంబ సభ్యులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బతుకమ్మ సంబరాలపై మంత్రి జూపల్లి సమీక్ష

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మరికంటే భవాని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాల నిర్వహణపై చర్చించారు.

## కేటీఆర్‌పై కుట్ర జరుగుతోంది.. సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

అంతేకాకుండా, బెంగళూరులోని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో కార్యాలయంలో కేటీఆర్‌ను ఇరికించేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్ డ్రగ్స్ కేసులో ఓ ప్రముఖ సినీ నటి ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కేటీఆర్ పేరు ప్రస్తావించారని, దాన్నే ఆధారంగా చేసుకొని ఇప్పుడు కుట్ర పన్నే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ వ్యవహారంపై బీజేపీ నేతలు, ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ విచారణ చేసి వాస్తవాలు తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ మోసాన్ని వివరించడంలో మేం విఫలమయ్యాం:కేటీఆర్

అబద్ధాల పునాదుల మీదనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డి చేతిలో ప్రజలు మోసపోవడంలో వారి తప్పు లేదు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత, కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. పాతకాలపు కాంగ్రెస్ రోజులను తిరిగి తీసుకువచ్చింది. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించడంలో పార్టీగా మేం విఫలమయ్యాం. మనం చేసిన మంచిని, అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం' అని చెప్పారు.

## పాలేరులో పొంగులేటి ఎలా గెలుస్తాడో చూస్తా - KTR

కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు భద్రాద్రి-పాలేరు ప్రాంతాల్లో రాజకీయ చర్చకు దారితీశాయి. పొంగులేటి గెలుపు కేవలం రాజకీయ పరిస్థితుల వలన జరిగినదా, లేక ప్రజల మద్దతుతో సాధించిన విజయమా అనే అంశంపై వర్గాల మధ్య చర్చ మొదలైంది. రాబోయే ఎన్నికల దిశగా బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రభుత్వ సలహాదారుగా NVS రెడ్డిపుస్తక సమీక్షలు

దీని ద్వారా పరిపాలనా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా రవాణా, నగరాభివృద్ధి, విద్యా రంగాలకు సంబంధించిన విభాగాల్లో ఈ మార్పులు చోటుచేసుకోవడం విశేషం.

ఎన్వీఎస్ రెడ్డి కి కొత్త పదవి - మెట్రోకు కొత్త ఎండీ

హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ఎండీగా పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ, ఆయనను ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుడిగా నియమించింది. రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. మరోవైపు, నూతన ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు చేపట్టనున్నారు. మెట్రో సేవల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన పాత్ర కీలకమవుతుందని భావిస్తున్నారు.నగరాభివృద్ధి రంగంలో కీలకమైన సెక్రటరీగా శ్రీవాత్సవ నియమించబడ్డారు. అదేవిధంగా, విద్యా రంగానికి చెందిన గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలతో హైదరాబాద్ నగర అభివృద్ధి, విద్యా రంగాల్లో కొత్త దిశగా పనులు సాగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్పులు ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలపై దృష్టి సారించడాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రోజుకో కొత్త ట్విస్ట్

కల్వకుంట్ల కవిత సైతం పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు బరిలోకి దిగేందుకు సన్నాహకాలు చేస్తున్నాయి.బీఆర్ఎస్ మళ్లీ జూబ్లీహిల్స్ స్థానాన్ని తామే కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలోకి దింపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు ఇప్పటికే ఈ నియోజకవర్గంలోని డివిజన్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వరుసగా సమావేశమవుతూ.. వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే జనంలోకి వెళ్లి.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు ఎలా మంగళం పాడిందో వివరించాలంటూ కేటీఆర్ ఇప్పటికే సోదాహరణగా వివరించారు.ఇంకోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ నేతలు, పార్టీ నేతలతో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చేయాలని ఈ సందర్భంగా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదీకాక.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేదు.ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె సైతం ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణ జాగృతి తరుఫున ఆమె సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఒక ప్రచారం సాగుతోంది.

## తెలంగాణ రైతు సంక్షేమం దేశం మొత్తానికి ఆదర్శం: తుమ్మల

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయాలి..

తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

అనుప్రియ పటేల్‌తో తుమ్మల భేటీ..

అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(మంగళవారం) కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ప్లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ప్లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## తారా కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 16: సంగారెడ్డి జిల్ల తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రసాయన శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.

ఈ భూమి పరిరక్షణకు సూర్యకిరణాల నుండి రక్షించేది ఓజోన్ పొర అని, అయితే నగరికరణ, పట్టణీకరణ వల్ల పరిశ్రమలు పెరిగి జల కాలుష్యం, వాయు కాలుష్యం వంటి వాటి వల్ల క్రమంగా ఓజోన్ కొరకు రంధ్రాలు పెరుగుతున్నాయని, ఇదే భవిష్యత్తులో జరిగితే సూర్యుడు యొక్క అతినీలలోహిత కిరణాల ప్రభావము భూమిపై పడి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతుందని, ఈ ఓజోన్ పొరను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. ఓజోన్ పొర, దానికి సంబంధించి న అంశాలపై విద్యార్థులు పిపిటి ద్వారా వివరించడం జరిగింది. రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ మన అందరి బాధ్యత అని, పర్యావరణంలో సమతుల్యాన్ని పాటిస్తూ అన్ని రకాల కాలుష్యాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు.ఈ కార్యక్రమములో రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి.




వినోద్ కుమార్ అధ్యాపకురాలు డాక్టర్ వల్లి సౌభాగ్యం, డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

### సేవా పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా రక్తదానం చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణఖేడ్, సెప్టెంబర్ 16:భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు 'సేవా పక్వాడ్' కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రక్తదానం మంచి సేవ. మానవత్వానికి ఇది అతి ముఖ్యమైన ఉదాహరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ , మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప , రాష్ట్ర నాయకులు అశోక్ , సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ వెంకట నర్సింహా రెడ్డి , సీనియర్ నాయకులు అనంత్ రావు కులకర్ణి పాల్గొన్నారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శంషాబాద్ రాజు, కార్యదర్శి అరుణ్ రాజు, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, మండల అధ్యక్షులు దశరత్, రాజశేఖర్, శంకర్ రావు, రాజశేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సుగుణాకర్, విట్టల్, సాయి, నాగేందర్ తదితరులు కూడా హాజరై రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా అనేక మంది గర్భిణులు, శస్త్ర చికిత్సలు చేయించుకునే రోగులకు అవసరమైన రక్తాన్ని సమకూర్చే అవకాశం లభించిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.

# బీహెచ్ఈఎల్ చౌరస్తా నుండి అమీన్పూర్ వరకు నూతన రోడ్డు అవసరం పై ఎంపీ రఘునందన్ రావు పరిశీలన

## రోడ్డుల పరిస్థితిపై స్పందించిన బీజేపీ నేత ఎడ్ల రమేష్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 16: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీహెచ్ఈఎల్ చౌరస్తా నుండి బంధం కొమ్ము, అమీన్పూర్ మార్గంలో నూతన రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ రోజు మేడక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు హెచ్ఎండిఏ కమిషనర్ కర్ణన్ , జోనల్ కమిషనర్ కూడ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. వాహనాల రద్దీ, బీబీ రోడ్డు పొడవునా తీవ్రంగా పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు, చెత్త రోడ్ల వలన ప్రజలకు ఎదురవుతున్న అపాథి పరిస్థితులపై వారు సమీక్ష నిర్వహించారు. పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎడ్ల రమేష్ మాట్లాడుతూ –బీహెచ్ఈఎల్ చౌరస్తా నుండి అమీన్పూర్ వరకు నూతన రోడ్డు నిర్మాణం అత్యంత అత్యవసరం. ఈ మార్గాన్ని ఉపయోగించుకునే ప్రజలు, వ్యాపారవేత్తలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే మాస్టర్ప్లాన్‌లో భాగంగా ఈ రోడ్డు ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి," అని కోరారు. అలాగే కేంద్రం సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు ఎంపీ రఘునందన్ రావు మద్దతుతో బీజేపీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఎడ్ల రమేష్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో పునాది పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య ప్రసాదాన్ని ప్రముఖులకు అందజేసిన BRS నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

## తిరుమల దైవ దర్శనానంతరం స్వయంగా తీసుకొచ్చిన లడ్డూ ప్రసాదం, తులసి తాళి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:ఇటీవల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి తిరుమల క్షేత్రంలో దివ్య దర్శనం పొందిన పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ , స్వామివారి లడ్డూ ప్రసాదం మరియు తులసి తాళిని స్వయంగా తీసుకొని తిరుమల నుండి తిరిగి వచ్చారు. ఆయన భక్తిశ్రద్ధలతో తీసుకొచ్చిన ఈ పవిత్ర ప్రసాదాలను రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ హరీష్ రావు, పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి , కార్పొరేటర్ శ్రీ మెట్టు కుమార్ , మాజీ జెడ్పిటిసి శ్రీ కొలను బాల్ రెడ్డి కి మరియు తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ సోమిరెడ్డి గారికి ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, "కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయాకటాక్షం ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని భక్తిభావంతో పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు అందుకున్న శివంపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులు






సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 16: లయన్స్ క్లబ్ నర్సాపూర్ వారు నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో శివంపేట మండలంలోని చెంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి,సంతోష్ కుమార్ గుప్తా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్,నారాయణరావు , మరియు శివంపేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ,జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్ , శివంపేట మండల కేజీవీబీ ప్రిన్సిపల్ మంజుల మరియు లయన్స్ క్లబ్ నర్సాపూర్ అధ్యక్షులు ఎం ,రాఘవేందర్ రావు సెక్రటరీ ఎన్, అశోక్ కుమార్ కన్వీనర్ బుచేశ్ యాదవ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో రక్తదాన శిబిరం

## బీజేపీ అందోల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో సేవా పఖ్వాడ్ కార్యక్రమం

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం సేవా కార్యక్రమం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జోగిపేట, సెప్టెంబర్ 16: భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారి సూచనలతో, బీజేపీ అందోల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో "సేవా పఖ్వాడ్" లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ రక్తదాన శిబిరం సెప్టెంబర్ 17, 2025 (మంగళవారం) ఉదయం 11:00 గంటలకు జోగిపేట ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు తప్పకుండా పాల్గొనాల్సిందిగా బీజేపీ వట్పల్లి మండల్ అధ్యక్షులు కే అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రక్తదానం ఒక మహత్తరమైన సేవ అని పేర్కొంటూ, ప్రధానమంత్రి మోదీ జన్మదినాన్ని అర్థవంతంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రజలలో సేవా భావం పెంపొందించేందుకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అమలుకు నోచుకోని 100 రోజుల ప్రణాళికపై సిపిఎం పార్టీ ఆగ్రహం

## సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి, సెప్టెంబర్ 16: పేరుకే "100 రోజుల ప్రణాళిక" అని ప్రకటించినా, అమలుకు నోచుకోలేదని సిపిఎం పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సమస్యలను పట్టించుకోని ప్రభుత్వ వైఖరికి నిరసనగా, సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ "జిల్లా కేంద్రం అయిన సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డులో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల సమయంలో రోడ్లు కొట్టిపడిపోతుండగా, వీధిలైట్లు లేక రాత్రిళ్లు ఇంటికి వెళ్లడానికే భయపడుతున్నారు. తాగునీటి సమస్య తీర్చకపోవడం, మంజీరా నీటిని విడుదల చేయకపోవడం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు," అని తెలిపారు. వర్షాల కారణంగా పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి దోమలు ప్రబలిపోతున్నాయని, దాంతో డెంగీ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పొంచి ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే, ప్రజల ఐక్యంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేయగా, "మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం" అని మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సంగారెడ్డి ఏరియా కమిటీ సభ్యులు బాలరాజు, శివ శంకర్, పాండు శంకర్, రాకేష్, రాములు, రాజ్ కుమార్, దుర్గయ్య, ఎలీషా, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ తహసీల్దార్‌కు జైలు శిక్ష - లంచం కేసులో తీర్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): నల్గొండ జిల్లా తిరుమలగిరి మండల తహసీల్దార్ శ్రీనివాస్ రాజు లంచం కేసులో దోషిగా తేలి శిక్షకు గురయ్యారు. SPE & ACB కేసులపై విచారణ జరిపిన హైదరాబాద్ 1వ అదనపు ప్రత్యేక న్యాయమూర్తి, 16 సెప్టెంబర్ 2025న తీర్పు వెలువరించారు.

శిక్ష వివరాలు

P.C. Act 1988, సెక్షన్ 7 ప్రకారం:

1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష

?25,000 జరిమానా (చెల్లించకపోతే 1 నెల సాధారణ జైలు శిక్ష)

P.C. Act 1988, సెక్షన్ 13(1)(d) r/w 13(2) ప్రకారం:

1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష

?25,000 జరిమానా (చెల్లించకపోతే 1 నెల సాధారణ జైలు శిక్ష)

కేసు నేపథ్యం

2011 డిసెంబర్ 30న తహసీల్దార్ శ్రీనివాస్ రాజు రైతు భూస్వామి నుంచి వ్యవసాయ భూముల మ్యూటేషన్ మరియు పత్తాదారు పాస్‌బుక్ జారీ చేయడానికి ?1,00,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. ఈ సమయంలో %ూజదీ% బృందం అతన్ని పట్టుకుంది.

ప్రజలకు హెచ్చరిక

ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా ప్రజలు వెంటనే ACB టోల్‌ఫ్రీ నంబర్ 1064కి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. అదనంగా WhatsApp (9440446106), Facebook (Telangana ACB), Twitter/X (@TelanganaACB) ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదు దారుల పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.



**Press Note No. 165** | **Dt: 16.09.2025.**

**Sri Ch. Srinivas Raju @ Srinivas, Occ: Tahsildar, Thirumalagiri Mandal, Nalgonda District convicted in Cr. No. 20/ACB-HR/2011 of ACB case**

On 16.09.2025, Hon'ble 1st Addl. Special Judge for SPE & ACB Cases, Hyderabad pronounced Judgment in Cr. No. 20/ACB-HR/2011 in CC No.32/2014 convicting the Accused Officer (AO) Sri Ch. Srinivas Raju @ Srinivas, Tahsildar, Thirumalagiri Mandal, Nalgonda District under Section 248 (2) Cr. P.C., for the offence under Section 7 of P.C. Act, 1988 and sentenced to undergo Rigorous Imprisonment for a period of one (1) year and also to pay a fine of Rs. 25,000/- (Rupees twenty-five thousand only). In default of payment of the fine amount, AO is sentenced to undergo Simple Imprisonment for a period of one (1) month. He is further sentenced to undergo Rigorous Imprisonment for a period of one (1) year and also to pay a fine of Rs. 25,000/- (Rupees twenty-five thousand only) for the offence under Section 13 (1) (d) r/w 13 (2) of P.C. Act, 1988. In default of payment of the fine amount, he shall undergo Simple Imprisonment for a period of one (1) month.

Brief facts of the case are that, on 30-12-2011 AO Sri Chakrahari Srinivas Raju @ Srinivas, Tahsildar, Thirumalagiri Mandal, Nalgonda District had been trapped by ACB when he demanded and accepted an amount of Rs. 1,00,000/- as bribe from the complainant for doing an official favour i.e. "mutation of his agricultural lands in the revenue records and to issue pattadar pass Books".

In case of demand of bribe by any Public servant, the public are requested to contact Toll Free Number of A.C.B., i.e. 1064 for taking action as per law. ACB Telangana can also be contacted through social media platforms i.e. whatsapp (9440446106), Facebook (Telangana ACB), X/formerly twitter (@TelanganaACB). The name and details of the complainant/victim will be kept secret.

P.R.O.,
Anti-Corruption Bureau,
T.G., Hyderabad.

# కొత్త టీచర్లలో సగం మహిళలే!

అమరావతి, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): మెగా డీఎస్సీలో 15,941 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. 16,347 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయగా అభ్యర్థుల కొరతతో 406 పోస్టులు మిగిలిపోయాయి. టీచర్ ఉద్యోగాలకు ఎంపికైన వారి పేర్ల తుది జాబితాలను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో విడుదల చేశారు. కొత్త టీచర్లకు విద్యాశాఖలోకి ఆహ్వానం పలికారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు తొలి సంతకం, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నారా లోకేశ్ తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైలుపైనే పెట్టారని గుర్తుచేశారు. పది మేనేజ్‌మెంట్ల పాఠశాలల్లో 16,347 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. ఇప్పటి వరకూ వందకు పైగా కేసులు మెగా డీఎస్సీపై వచ్చాయని, వాటిని అధిగమించి పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేశామని చెప్పారు. 3,36,300 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ప్రాథమిక కీలపై 1.4 లక్షల అభ్యంతరాలు వచ్చాయని, వాటిని పరిష్కరించి తుది కీలు విడుదల చేశామని వివరించారు. మిగిలిపోయిన 406 పోస్టులను క్యారీ ఫార్వార్డ్ విధానంలో తర్వాత డీఎస్సీలో భర్తీ చేస్తామన్నారు. అంతేగానీ ఈ డీఎస్సీలో వెయిట్ లిస్ట్, రెండో జాబితాలు ఉండవని అధికారులు స్పష్టంచేశారు. ఈ డీఎస్సీలో తొలిసారి హారిజంటల్ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు అమలుచేశామని తెలిపారు. ఎంపికైన 15,941 మందిలో 7,955 (49.9శాతం) మంది మహిళలు, 7,986 (50.97శాతం) పురుషులు ఉన్నారని తెలిపారు.

# గిరిజన గ్రామాల్లో వింత పురుగులు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): మండలంలోని పెదవలస పంచాయతీలో గల ఆరు గ్రామాల్లో వింత పురుగులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నాయి. నెల రోజుల క్రితం తక్కువగా కనిపించిన పురుగులు ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో వేల సంఖ్యలో పెరిగిపోయాయి. కాఫీ తోటల్లో నీడనిచ్చే చెట్లు, గ్రామాల్లో ఉన్న చెట్లపై ఈ పురుగులు తిష్ఠ వేశాయి. ఈ పురుగులు తాకితే శరీరంపై దద్దుర్లు వస్తున్నాయని ఆదివాసీలు చెబుతున్నారు. నెల రోజుల క్రితం చాపరాతిపాలెం, రంపుల, డోకులూరు, బందవీధి, కొక్కితపాడు, పెదవలస గ్రామాల్లో ఈ పురుగులు కనిపించాయి.

# నడుస్తూ రోడ్డుపైనే కుప్పకూలి.. గుండెపోటుతో డిగ్రీ విద్యార్థిని మృతి



%నందిగామ, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్):అప్పటిదాకా కాలేజీలో శ్రద్ధగా పాఠాలు విని ఇంటికి బయల్దేరిన డిగ్రీ విద్యార్థిని.. నడుస్తూ నడుస్తూనే రోడ్డుపై కుప్పకూలింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా ఆమె గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. అందరి నీ విస్మయానికి గురిచేసిన ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగింది. అనాసాగరం గ్రామానికి చెందిన మాగం నాగమణి(18) నందిగామలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో సీఎం రోడ్డులో స్నేహితురాలితో కలిసి నడుచుకుంటూ వెళ్తు న్న ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. దీంతో అక్కడున్న వారు ఆమెను వెంటనే స్థానిక ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్టు నిర్ధారించిన వైద్యులు ఆమెకు గుండెపోటు వచ్చినట్టు చెప్పారు. నాగమణి మృతి పట్ల అధ్యాపకులు, తోటి విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమెకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని చెప్పారు. కాలేజీకి బయల్దేరే ముందు గ్యాస్ సమస్య అనిచెప్పి టాబ్లెట్ వేసుకుని వచ్చిందని, సాయంత్రం వరకూ బాగానే ఉందని తెలిపారు.

# నేటి నుంచి ఓపీ బంద్



అమరావతి, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): ఎన్టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో మంగళవారం నుంచి ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు లేఖ రాసింది. 'మేం ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వానికి సహకరిస్తూ వసు_న్నాం. అయితే ఆస్పత్రుల ఆర్థిక భారం నేపథ్యంలో సేవలను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. దాదాపు రూ.2 వేల కోట్లు బకాయిలతో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే బకాయిలు విడుదల చేయాలి. వారం రోజుల్లోగా ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలి' అని ఆసుపత్రుల సంఘం ప్రకటించింది.

# మూత్ర సంబంధ వ్యాధులపై వైద్య పరిశోధనలు




గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో మూత్ర సంబంధిత వ్యాధులు నియంత్రణకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఏపీ శాఖ నడుం బిగించింది. దీనికోసం అమెరికాకు చెందిన ఇప్పైటీ రిసెర్చ్ సెంటర్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిశోర్ తెలిపా రు. గుంటూరులోని ఐఎంఏ హాల్‌లో జరిగిన కార్యక్రమం లో డాక్టర్ నందకిశోర్, ఇప్పైటీ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ సందీప్ నాదెండ్ల ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. డాక్టర్ నందకిశోర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాల యూరిన్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న 300 మంది నుంచి మూత్ర నమూనాలు సేకరించి అత్యంత ఖరీదైన అతి సూక్ష్మస్థాయి మాలిక్యులర్ పీసీఆర్ పరీక్షలు, వివిధ మందుల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సంబంధ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చేసే పరిశోధనల్లో ఈ ఇన్ఫెక్షన్లను ఏ యాంటీబయాటిక్స్ పూర్తిగా నియంత్రిస్తాయో తెలుస్తుందన్నారు. ఇప్పైటీ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ సందీప్ నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో అత్యాధునిక వైద్య పరీక్షలు, పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా..!



బల్లికురవ, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): దశాబ్దా ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు శిథిలావస్థకు చేరాయి. కొన్ని గ్రామాలలో ఇనప చువ్వలు కూడా బయటపడి గాలులకు స్తంభాలు విరిగి పడేలా ఉన్నా యి. దీంతో తరచూ ప్రమాదాలు లో-వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. దీనిపై దృష్టిసారించిన ఆర్‌డీఎస్ఎస్ పథకం ద్వారా ప్రత్యేక లైన్ల పనులను శరవేగంగా చేయిస్తోంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పలుగ్రామాల్లో జోరుగా పనులు సాగుతున్నాయి. %మండలంలోని గుంటుపల్లి, అంబడిపూడి, వల్లాపల్లి, చెన్నుపల్లి, ముక్తేశ్వరం, సూరేపల్లి, కొణిదెన, నక్క బొక్కలపాడు, బల్లికురవ, మల్లాయపాలెం తదితర గ్రామాలలో రెండు మాసాల నుంచి ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా ప్రత్యేక విద్యుత్ లైన్ల పనులు చేపడుతున్నారు. గ్రామాలలో సుమారు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పాత స్తంభాలను తొలగించి బాగా ఎత్తుగా ఉన్న స్తంభాలను ఏర్పాటు చేసి కొత్త వైర్లు కూడా వేస్తున్నారు. దీనికి తోడు గతంలో గ్రామాలలో సింగిల్ ఫేస్ విద్యుత్ మాత్రమే ఉండేది. ఇప్పుడు ప్రత్యేక లైన్ల వలన వ్యవసాయానికి ప్రత్యేక లైన్‌తో పాటు గృహాలకు సైతం త్రిఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. దీనివలన గ్రామాలలో వినియెగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందనుంది. అలానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు విద్యుత్ స్తంభాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. లైన్ల ఏర్పాటులో భాగంగా అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను సైతం తొలగిస్తుండడంతో ముందు మందు విద్యుత్ సరఫరాలో లోపాలు కూడా వచ్చే సమస్య ఉండుదు అని అధికారులు అంటున్నారు. గతంలో ఉన్న సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను తీసి వేసి కొత్తగా 100 కేవీ త్రిఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు అన్ని పూర్తి అయితే గ్రామాలలో విద్యుత్ సమస్యలు తొలగి పోతాయని ప్రజలు అంటున్నారు. గ్రామాలలో జరుగుతున్న విద్యుత్ లైన్ల పనులను అద్దంకి డీవిజన్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, మార్టూరు ఏడీఈ సురేంద్రబాబు, ఏఈ శ్రీనివాసరావు, గ్రామాల విద్యుత్ సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు. కొన్ని గ్రామాలలో చేపట్టిన పనులు పూర్తి కాగానే మిగిలిన గ్రామాలలో చేయిస్తామని అధికారులు అంటున్నారు.

# పులిమచ్చల టేకు చేప చిక్కింది..

## అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు చిక్కిన పులిమచ్చల టేకు చేప



అంతర్వేది సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): సముద్రంపై వేటకు వెళ్లిన మత్స్యకారుల వలకు అరుదైన చేప చిక్కింది. డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు సుమారు పది కిలోల పులిమచ్చల టేకు చేప పాట దొరకగా వేలం పాట నిర్వహించారు. దీనిని స్థానికులు వింతగా చూశారు. ఈ చేప పొట్ట భాగంలో, బ్లాడర్‌లో ఔషధ గుణాలు ఉ ండడంతో ఎక్కువగా మందుల తయారీలో ఉపయోగిస్తారని మత్స్యకారులు తెలిపారు. ఈ చేప ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణిస్తూనే ఉంటుందని, అప్పుడప్పుడు చిక్కుతూ అదృష్టం తెచ్చిపెడుతుందన్నారు.

# రేబిస్‌తో నాలుగేళ్ల బాలుడి మృతి



పొన్నూరు : సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): వీధి కుక్క దాడి చేయడంతో రేబిస్ బారినపడిన నాలుగేళ్ల బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని వెల్లలూరు గ్రామానికి చెందిన తాడిశెట్టి రాజా, జ్యోతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉ న్నారు. రాజా వ్యవసాయ పనులు చేస్తుంటారు. సుమారు 15 రోజుల కిందట కుమారుడు కార్తీక్ ఇంటి బయట ఉండగా.. వీధి కుక్క బాలుడి తల, చేతులపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మూడు రోజుల తర్వాత బాలుడి ఆరోగ్యంలో మార్పులు రావడంతో విజయవాడలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్చారు. రేబిస్ సోకినట్లు వైద్యులు గుర్తించి చికిత్స చేశారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలోని అత్యవసర విభాగానికి తరలించారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు.

# అల్లరి చేస్తుందని విద్యార్థిని తలపైకొట్టిన టీచర్ చిట్లిన బాలిక పుర్రెఎముక




పుంగనూరు (చిత్తూరు) :˜సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): తరగతి గదిలో విద్యార్థిని అల్లరి చేస్తోందని ఉ పాధ్యాయుడు కొట్టడంతో బాలిక తలకు గాయమై ఆసుపత్రి పాలైంది. చిత్తూరు జిల్లా పుంగనూరులో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు పట్టణానికి చెందిన హరి, విజేతల కుమార్తె సాత్విక నాగశ్రీ (11) స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఈ నెల 10వ తేదీన తరగతి గదిలో ఆ విద్యార్థి అల్లరి చేస్తోందని ఆమె తలపై హిందీ ఉ పాధ్యాయుడు స్కూల్ బ్యాగ్‌తో కొట్టాడు. అదే స్కూల్లో బాలిక తల్లి విజేత పనిచేస్తున్నప్పటికీ మాములుగానే కొట్టి ఉంటారనుకుని పెద్దగా పట్టించుకోలేదు. తలనొప్పిగా ఉందని మూడు రోజుల నుంచి నాగశ్రీ పాఠశాలకు వెళ్లలేదు. దీంతో ఆ బాలికను పుంగనూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకెళ్లగా, బెంగళూరు వెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. బాలికను బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా, పుర్రె ఎముక చిట్లినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయ్యిందని, అది విద్యార్థికి తీవ్ర సమస్యగా మారిందన్నారు. రాత్రి స్కూల్ యాజమాన్యంపై విద్యార్థి తల్లి, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అతిసారకు జ్వరాలు తోడు

## నమోదవుతున్న కొత్త కేసులు

## వారం అవుతున్నా అదుపులోకి రాని పరిస్థితి

విజయవాడ సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): విజయవాడలోని న్యూఆర్ఆర్‌పేటలో అతిసారకు జ్వరాలు తోడయ్యాయి. వైద్య బృందాలు నిర్వహించిన ఇంటింటి సర్వేలో జ్వరాల కేసులు కూడా అధికంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో ఈ నెల 9న డయేరియా ప్రబలింది. అప్పటి నుంచి కొత్త కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కొత్తగా ఏడుగురు డయేరియా బారిన పడ్డారు. వారం రోజులు అవుతున్నా వ్యాధి ఇంకా అదుపులోకి రాకపోవడం ఆందోళనకు గురి చేస్తోంది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డిఎం అండ్ హెచ్ఓ) చెప్తున్న వివరాల ప్రకారం మొత్తం 313 మంది డయేరియా బారిన పడ్డారు. బాధితుల్లో 253 మంది డిశ్చార్జి అయ్యారు. వైద్యశిబిరాల్లో ఇంకా 60 మంది చికిత్స పొందుతున్నారు. వైద్యశిబిరాల్లో అరకొరగా చికిత్స అందించి పంపేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారాయణ అనే వృద్ధుడు డయేరియాతో ఆదివారం మధ్యాహ్నం కేర్ అండ్ షేర్ వైద్యశిబిరానికి వచ్చారు. చికిత్స అనంతరం అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్లు ఆయనకు డిశ్చార్జి ఇచ్చేశారు. ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో తెల్లవారుజామున నారాయణ మరలా వైద్యశిబిరానికి చికిత్స కోసం వచ్చారు. తిరువూరుకు చెందిన కార్పెంటర్ ఆర్ నాగేశ్వరరావు న్యూ ఆర్ఆర్‌పేటలో ఉంటున్న తన తల్లి లక్ష్మీకాంతం డయేరియా బారిన పడి మృతి చెందడంతో ఇక్కడకు వచ్చారు. ఆయనకు కూడా రాత్రి నుంచి వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో కేర్ అండ్ షేర్ వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారు. నాగేశ్వరరావు బంధువు ఆర్ వెంకన్న కూడా తాజాగా డయేరియా బారిన పడ్డారు. వైద్య బృందాలు ఈ నెల పదో తేదీ నుంచి 14వ తేదీ వరకూ నిర్వహించిన ఇంటింటి సర్వేలో డయేరియా కేసులు 146 బయటపడ్డాయి.

# హెూటల్ ఫుడ్‌లో రంగులు, రసాయనాలు



విశాఖపట్నం సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్):నగర పరిధిలోని అనేక హెూటళ్లు ఆహార పదార్థాల తయారీలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రంగులు, రసాయనాలను వినియోగిస్తున్నాయి. ఈ విషయం పరీక్షల్లోనే నిర్ధారణ అయ్యింది. గత నెల ఆహార భద్రత, ప్రమాణాల శాఖ, తూనికలు కొలతలు శాఖ అధికారులు సంయుక్తంగా పలు హెూటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాణ్యత లేని, రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను గుర్తించి వాటి నమూనాలను (మొత్తం 81) సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించారు. ఆ పరీక్షల ఫలితాలు అధికారులకు అందాయి. మొత్తం 81 నమూనాల్లో ఇరవై తొమ్మిదింటిలో తేడాలు ఉన్నట్టు తేలింది. అందులో 15 నమూనాల్లో ప్రజల ఆరోగ్యానికి హాని చేకూర్చే రసాయనాలు, రంగులు వినియోగించినట్టు తేలింది. ఇందులో చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, ఫిష్ ఐటమ్స్ ఉన్నాయి. వీటిలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కొన్నిరకాల రంగులను అధికంగా వినియోగించినట్టు ఫలితాల్లో తేలింది. అలాగే, మరో 14 నమూనాల్లో నాణ్యత ప్రమాణాలు తక్కువ ఉన్నట్టు వెల్లడైంది. వీటిలో బెల్లం, ఐస్‌క్రీమ్‌లు, స్వీట్లు, జీడి పప్పు పొడి, కేకులు ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి హెూటల్స్, రెస్టారెంట్లు, స్వీట్స్, బేకరీల యజమానులకు 46 (4) కింద నోటీసులు ఇచ్చినట్టు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్.కల్యాణచక్రవర్తి తెలిపారు. 30 రోజుల్లో కొంత మొత్తం డీడీ చెల్లించి మరోసారి పరీక్షలు చేయించుకునే అవకాశం వారికి అందిస్తామన్నారు. మరోసారి పరీక్షలకు ముందుకు రాకపోతే ఇప్పుడు వచ్చిన ఫలితాలను ఫైనల్‌గా నిర్ధారించి కేసులు నమోదు చేయనున్నట్టు వెల్లడించారు. ఆరోగ్యానికి హానికరంగా తేలిన 15 నమూనాలకు సంబంధించిన హెూటళ్లు, రెస్టారెంట్ల యజమానులపై కోర్టుల్లో క్రిమినల్ కేసులు పెడతామని, నాణ్యత తక్కువగా ఉన్నట్టు నిర్ధారణ అయిన వాటిపై జాయింట్ కలెక్టర్ కోర్టుల్లో కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. హెూటళ్లు, రెస్టారెంట్స్ నిల్వ ఉంచిన ఆహారాన్ని వేడి చేసి ప్రజలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బేకరీలు, స్వీట్స్ దుకాణ యజమానులు కూడా ప్రమాణాలు పాటించాలన్నారు.

# యుటిఎఫ్ 'రణభేరి'




యంత్రాంగం సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): విద్యారంగ, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ రణభేరి మోగించింది. సోమవారం రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల నుంచి జాతాలను ప్రారంభించింది. ఈ జాతాలు ఈ నెల 19 వరకూ కొనసాగనున్నాయి. తొలిరోజు ఆయా జాతాలకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాగతం పలికారు. శ్రీకాకుళం జిల్లా పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఢంకా మోగించి రణభేరి జాతాను ప్రారంభించారు. కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు, సిఐ సూర్యనారాయణ పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకొని సెక్షన్–30 అమల్లో ఉందని, జాతాకు అనుమతుల్లేవని అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ నాయకులు చెప్పినా డిఎస్‌పి అంగీకరించలేదు. దీంతో, యుటిఎఫ్ నాయకులు జాతాను కొనసాగించేందుకు ప్రయత్నించగా వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ కోశాధికారి రెడ్డి మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తితోపాటు పలువురు నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి కాశీబుగ్గ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరును నిరసిస్తూ యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. రెండు గంటల పాటు స్టేషన్‌లో నిర్బంధించి అనంతరం వారిని సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు. ఆ తర్వాత జాతా కొనసాగింది.

# అర్ధరాత్రి హాహాకారాలు..!



సర్పవరం జంక్షన్ సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్):కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మం డలం రమణయ్యపేటలో దారుణం జరిగింది. పె ట్రోలు, డీజిల్ పోసి ఫ్లాటుకి నిప్పు పెట్టడమే కాకుండా ఇంట్లో ఉన్న వారిని అగ్నికి ఆహుతి చేసేందుకు యత్నించిన సంఘటన అర్ధరాత్రి జరిగింది. ఈ ఉదంతంపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంచలనం రేకెత్తింది. వ్యక్తిగత కక్ష, ఆర్థిక లావాదేవీలే కారణంగా పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. వివరాల్లో కెళితే కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట మండల పరిషత్ కా ర్యాలయం సమీపంలో గల గోపీకృష్ణా రెసిడెన్సీ లో మెకానిక్ పిల్లి సత్తిబాబు, భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు నివసిస్తున్నారు. వారంతా భోజనం చేసి ఆదివారం రాత్రి 12 గం టల తర్వాత పడుకున్నారు. సుమారు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గదిలో నుంచి పెట్రో లు, డీజిల్ వాసన రావడం, శ్వాస తీసుకోవ డంలో తీవ్ర ఇబ్బందిగా ఉండడంతో మెలుకువ వచ్చి సత్తిబాబు లేచి పరిశీలించగా, పెట్రోలు, డీజిల్ వాసనతో పాటూ మంటలు రావడాన్ని గుర్తించి కుటుంబ సభ్యులను లేపి తలుపులు తీసేందుకు ప్రయత్నించాడు. మంటలతో వీరి హాహాకారాలను గుర్తించిన సమీపం ఫ్లాట్స్ వాసు లు వచ్చి ఇంటి తలుపులు, అద్దాలు బద్దలు కొట్టి అతికష్టంపై సత్తిబాబు, భార్య దుర్గ, బాలికలు సృజన, భానుచంద్రిక, ఆరేళ్ల మణికార్తిక్‌ను బ యటకు ప్రాణాలతో తీసుకురాగలిగారు. మం టల్లో గదుల్లో ఉన్న ఫర్నీచర్, ఇతర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంపై స్థాని కులు ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన అగ్నిమాపక వాహనంపై సిబ్బం ది వచ్చి మంటలను ఆర్పగలగడంతో పక్క పోర్ష న్‌లకు పెను ప్రమాదం తప్పింది. గ్యాస్ సిలిం డర్ పేలి ఉంటే మరింత ప్రమాదం వాటిల్లి ఉం డేది. తాము నివసిస్తోన్న అపార్టుమెంట్ పెంట హౌస్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తిపై అనుమా నం వ్యక్తం చేస్తూ బాధితుడు పిల్లి సత్తిబాబు సర్పవరం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. సర్పవరం సీఐ బి.గోవిందరాజు ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు సదరు వ్యక్తితో వ్యక్తిగత, ఆర్థిక లావాదేవీలపై పలుసార్లు తగాదాలు పడి నట్ట భావిస్తున్నామన్నారు. పలు కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇంతటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా పోలీసులు అపార్టుమెంట్ పరిస ర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# పోలీసుల బెదిరింపు వల్ల వ్యక్తి మృతి




శింగనమల (అనంతపురం జిల్లా) : సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): పేకాట ఆడుతున్నావంటూ పోలీసులు బెదిరించడంతో ఓ వ్యక్తి తీవ్ర ఆందోళనకు గురై అధిక రక్తపోటుతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అనంతపురం జిల్లా శింగనమల మండల పరిధిలోని నాగలగుడ్డం తండా పరిధిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీల నిమిత్తం ఆదివారం రాత్రి ఆ గ్రామానికి వెళ్లారు. ఆ ప్రాంతంలో నాగులగుండం తండాకు చెందిన రామకృష్ణ నాయక్ (38) పోలీసులకు కన్పించారు. దీంతో, ఆయన పేకాట ఆడుతున్నారంటూ సెల్‌ఫోన్‌ను పోలీసులు తీసుకుని,పోలీసు స్టేషన్‌కు రావాలని చెప్పడంతో ఆందోళన పడి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు గార్లదిన్నె ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా, అనంతపురం తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. ఈ క్రమంలో ఆ వేకువజామున పరిస్థితి విషమించి శింగనమల ప్రభుత్వాస్పత్రిలో రామకృష్ణ మృతి చెందారు. ఆయనకు ముగ్గురు చిన్న పిల్లలున్నారు. భర్త మృతి విషయం తెలుసుకున్న ఆయన భార్య రెండు నెలల బాలింత స్పృహకోల్పోయారు. రామకృష్ణ నాయక్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయన మృతదేహంతో శింగనమల ప్రభుత్వాసుపత్రి, పోలీసు స్టేషన్ వద్ద ఉదయం ఆందోళన చేపట్టారు. ఆందోళన విషయం తెలుసుకున్న సిఐ కౌలుట్లయ్య, గార్లదిన్నె, నార్పల ఎస్ఐ సాగర్ పోలీసు స్టేషన్ వద్దకు చేరుకుని చర్చలు జరిపారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని నాగులగుండం తండాకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేశారు.

# బాలికపై అత్యాచారం

మదనపల్లె అర్బన్ సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): సెలవు రోజు కావడంతో వ్యవసాయం పొలం వద్దకు వెళ్లి ఆవులను మేపుకుంటున్న 13 ఏళ్ల బాలికపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మదనపల్లె మండలంలోని ఓ గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో బాలిక తల్లిదండ్రులు సబ్ కలెక్టర్‌కు, తాలూకా పోలీసులకు చేసిన ఫిర్యాదు ప్రకారం.. మదనపల్లె మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక మదనపల్లె పట్టణంలో ఓ ప్రయివేటు పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతోంది. రెండో శనివారం పాఠశాలకు సెలవు కావడంతో ఆవులను తోలుకొని బాలిక పొలం వద్దకు వెళ్లింది. అది గమనించిన గ్రామానికి చెందిన నరసింహులు అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న బాలిక నోరు అదిం పెట్టి, చెట్ల పొదలులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెప్పావంటే చంపేస్తానని బెదిరించాడు. తెల్లవారుజామున బాలికకు రక్తస్రావం అవడంతో తల్లికి అనుమానం వచ్చి గట్టిగా అడగడంతో విషయం బయటపెట్టింది. బాలికను తల్లిదండ్రులు మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు, తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలికి మెరుగైన చికిత్సలు అందించేలా సబ్ కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. నిందితుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

# గోడ కూలి విద్యార్థి మృతి

**పదిమందికి తీవ్ర గాయాలు**

**సిపిఎం సిఐటియు ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలు నిరసన**

**ఘటనపై మంత్రి టిజి భరత్ విచారం**



కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటన కర్నూలు జిల్లా కవాడీ వీధిలో చోటు చేసుకుంది. పది మంది విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడీ వీధిలో కీర్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆలస్యంగా వచ్చారని నెపంతో కొంతమంది విద్యార్థులను పాతబడిన గోడ పక్కన క్రమశిక్షణ చర్యల పేరుతో నిల్చోబెట్టారు. హఠాత్తుగా గోడ ఒక్కసారిగా విరిగి పడింది. దీంతో ఒకటోవ తరగతి విద్యార్థి హకిబ్ (5) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో పదిమంది తీవ్ర గాయాల పాలయ్యారు. విద్యార్థులను హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఇందులో ఒక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.విద్యార్థి మృతికి విచారం వ్యక్తం చేస్తూ మంత్రి టీజీ భరత్ వ్యక్తం చేశారు. కర్నూలు అర్బన్ తహశీల్దార్ రవికుమార్, ఎంఇఒ చేరుకొని ఘటనపై ఆరా తీశారు. సిపిఎం, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఇతర ప్రజా సంఘాల నాయకులు చేరుకొని ఆందోళన నిర్వహించారు. పోలీసులు అక్కడకు చేరుకుని వారికి నచ్చచెప్పారు. ఈ ఘటనపై జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్యాకు ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.

# మత్స్యకారుల ఆందోళనపై పోలీసుల ఉక్కుపాదం



నక్కపల్లి (అనకాపల్లి జిల్లా) సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రిలే దీక్షలకు అనుమతి లేదని పోలీసులు ఆంక్షలు విధించి 21 మందిపై కేసు నమోదు చేసినా, ఒకరిని నిర్బంధించినా మత్స్యకారులు వెనక్కి తగ్గకుండా, తమ ఆందోళనను రెండో రోజూ కొనసాగించారు. టెంట్ వేసేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డగించడంతో మత్స్యకారులు టెంటు లేకుండానే బైఠాయించి, మెడకు ఉరితాడు తగిలించుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తమ ఉనికికే ప్రమాదమని మత్స్యకారులు ఆవేదన వెలిబుచ్చారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తామంతా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసు బలగాలు మోహరించి ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. పోలీసుల తీరును వ్యతిరేకిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును ఉ

# ఆస్పత్రి నిర్లక్ష్యానికి యువతి నిండు ప్రాణం బలి

తార్నాక, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్):కడుపునొప్పి అని ఆస్పత్రికి వెళితే ఆ యువతి ప్రాణాలే పోయాయి. ఆపెండిసైటిస్ ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యుడు శస్త్రచికిత్స నిర్వహించాక కొన్ని గంటలకే ఆమె ఆరోగ్యం వికటించింది. చివరికి ఊపిరితిత్తుల్లోకి నీరు, రక్తం చేరి.. రక్తపువాంతులు కావడంతో బాధితురాలు గుండెపోటుతో మృతిచెందింది. ఆస్పత్రి నిర్వాహకులు, శస్త్రచికిత్స చేసిన వైద్యుడి నిర్లక్ష్యంతో 20 ఏళ్లకే ప్రాణాలు కోల్పోయిందా యువతి. మృతురాలు రేణికుంట శైలజ (20). యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థిని. (13న) ఆమెకు కడుపునొప్పి రావడంతో కుటుంబసభ్యులు నాచారంలోని శ్రీసత్య ల్యాప్రోస్కోపిక్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యుడు శ్రీనివాస్ గౌడ్, ఆమెకు అపెండిసైటిస్ ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. అడ్మిట్ చేసుకొని.. ఉదయం 11:30కు శస్త్రచికిత్స పూర్తిచేశారు. అయితే ఆరోజు సాయంత్రం 5:30 వరకు ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉన్నా ఒక్కసారిగా విపరీతమైన దగ్గు మొదలైంది. ఆపై రక్తపువాంతులు చేసుకోవడంతో కుటుంబసభ్యులు కంగారుపడి ఆస్పత్రి నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆస్పత్రిలో వైద్యులెవరూ అందుబాటులో లేరు. శైలజ పరిస్థితి విషమిస్తోందని సమాచారం ఇచ్చినా ఆపరేషన్ చేసిన వైద్యుడు శ్రీనివాస్ గౌడ్ గానీ, ఇతర వైద్యులు గానీ అక్కడికి రాలేదు. ఆమె పరిస్థితి మరింత విషమిస్తుండటంతో ఆస్పత్రి సిబ్బందే వైద్యం మొదలుపెట్టారు. అయితే ఆమె పరిస్థితి మెరుగుపడకపోగా మరింత విషమించింది. దీంతో చేతులెత్తేసిన సిబ్బంది, మరో ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించి.. అంబులెన్స్ ఏర్పాటు చేశారు.



అయితే అంబులెన్స్‌లో ఎలాంటి కనీస వైద్య సౌకర్యాలు, ఆక్సిజన్ కూడా లేకపోవడంతో బాధితురాలు శ్వాస తీసుకోవడం కూడా కష్టమైంది. ఆపై సికింద్రాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఆమె పరిస్థితి క్లిష్టంగా ఉందని చెప్పి చేర్చుకునేందుకు నిర్వాహకులు నిరాకరించారు. దాంతో.. తెల్లవారుజామున 6గంటల సమయానికి కుటుంబసభ్యులు ఆమెను మెడికవర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటి నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు ఆమెను బతికించేందుకు వైద్యులు ప్రయత్నించారు. కానీ ఊపిరితిత్తుల్లోకి నీరు, రక్తం చేరడంతో పాటు పలుమార్లు గుండెపోటుకు గురవడంతో రాత్రి 8గంటలకు శైలజ మృతిచెందింది. తొలుత.. ఆమెకు శస్త్రచికిత్స చేసిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పరిస్థితి విషమించినప్పుడు కనీసం మంచి ఆస్పత్రికి కూడా రిఫర్ చేయకపోవడంతోనే ఆమె మృతిచెందినట్లు కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు నాచారంలోని శ్రీసత్య ఆస్పత్రి ఎదుట అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. శైలజ మృతికి కారణమైన వైద్యుడిని అరెస్టు చేయాలని, ఆయన లైసెన్సును రద్దు చేయాలని, ఆస్పత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు.. 60 ఏళ్ల వృద్ధుడికి..




నల్లగొండ: సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్):మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్రి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వృద్ధుడు, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది.

# కోటి కార్డులు!రికార్డు స్థాయికి చేరిన తెల్ల రేషన్ కార్డులు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): తెల్ల రేషన్ కార్డుల సంఖ్య రాష్ట్రంలో రికార్డు స్థాయికి చేరుకుంది. గడిచిన నెల రోజుల్లో ఏకంగా 1.51 లక్షల కార్డులను పంపిణీ చేయటంతో.. తాజాగా 'కోటి' మైలురాయికి చేరింది. సెప్టెంబరు కోటా ప్రకారం రేషన్ కార్డుల సంఖ్య 99,70,832 కాగా.. ఇప్పుడు 1,01,22,324కు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని ఒక రికార్డుగా భావిస్తోంది. కొత్తగా కార్డులు పొందిన కుటుంబాలన్నీ అక్టోబరు నుంచి లబ్ధిదారుల జాబితాలో చేరతాయి. దసరా కానుకగా వీరికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో రేవంత్ సర్కారు ఏర్పడేనాటికి తెల్ల రేషన్ కార్డులపై ఉన్న లబ్ధిదారుల సంఖ్య 2.81 కోట్లు ఉండగా.. ప్రస్తుతం 3.25 కోట్లకు చేరటం గమనార్హం. నిజానికి, రేవంత్ సర్కారు అమలు చేసే ఆరు గ్యారెంటీల్లో రేషన్ కార్డుల పంపిణీ ఒకటి. రేవంత్ సర్కారు ఏర్పడేనాటికి 89,95,282 కార్డులున్నాయి. వీటిపై 2,81,47,565 మంది లబ్ధిదారులు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు కావాలంటూ కొత్తగా 18 లక్షల దరఖాస్తులు వచ్చాయి. జనవరి 26 (గణతంత్ర దినోత్సవం) నుంచి లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. మే చివరికి వచ్చేసరికి 2,03,156 కార్డులు మంజూరు చేసింది. ఈ ఏడాది జూలై 25వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించింది. పంద్రాగస్టు వరకూ 15 రోజులపాటు కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. అంతేనా.. కార్డుల మంజూరు ప్రక్రియను నిర్ణీత కాలానికే పరిమితం చేయకుండా.. నిరంతరాయంగా కొనసాగిస్తామని ప్రకటించింది. బియ్యంతోపాటు ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తదితర పథకాలకు కూడా రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటుండటంతో.. మంజూరు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పౌర సరఫరాల శాఖకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో గడిచిన నెల రోజుల వ్యవధిలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పెద్ద ఎత్తున చేపట్టారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు 15వ తేదీ (సోమవారం)నాటికి 1,51,492 కొత్త కార్డులను మంజూరు చేయటం విశేషం.

# అంగన్‌వాడీల ఆగ్రహం

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
## మంచిర్యాలలోని మంత్రి వివేక్ ఇంటి ఎదుట ధర్నా
## బలవంతంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



మంచిర్యాల అర్బన్/వేమనపల్లి, సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ ఇంటి ఎదుట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు ధర్నా చేశారు. %అంగన్‌వాడీల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు త్రివేణి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు భానుమతి రాజమణి, మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాశ్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా ధర్నాకు దిగారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికే సమస్యలపై ఐసీడీఎస్ కమిషనర్‌కు, సంబంధిత శాఖ మంత్రికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని, ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఐసీడీఎస్‌ను కాపాడాలని, అంగన్‌వాడీల్లోనే ప్రీ సూల్ నిర్వహించాలని కోరారు.పీఎంశ్రీ నిధులను అంగన్‌వాడీ కేంద్రాలకు కేంటాయించాలని, అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఢిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఆన్‌లైన్ యాప్‌ను రద్దు చేసి, పేస్ క్యాప్చర్‌ను తీసివేయాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగిరాకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, అంతకుముందు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్‌ను ఆయన ఇంటి వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాలలోని మంత్రి వివేక్ ఇంటికి బయలుదేరిన అంగన్‌వాడీ ఉద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు.

# తెలుగు రాష్ట్రాలకు అలర్ట్.. నేడు భారీ వర్షాలు..




సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్)::బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు (మంగళవారం) వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే.. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే.. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ మరోసారి భారీ వర్ష సూచన జారీ చేయడంతో నగరవాసులు ఉలిక్కి పడుతున్నారు. అయితే.. నగరంలో ఇప్పటికే భారీ వర్షాలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ మేరకు మరోసారి హెచ్చరిక జారీ కావడంతో.. ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.అయితే నగరంలో ఆదివారం కురిసిన వర్షాలకు నాలాలు ఉప్పొంగడంతో ప్రమాదాలు జరిగాయి. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆసిఫ్‌నగర్‌లో ఇద్దరు, ముషీరాబాద్‌లో ఒకరు గల్లంతయ్యారు. అఫ్జల్‌సాగర్ నాలాలో మామా, అల్లుడు కొట్టుకుపోగా... వినోదనగర్‌లో నాలాలో సన్నీ అనే యువకుడు కొట్టుకుపోయాడు. గచ్చిబౌలిలో గోడ కూలి మరొకరు మృతి చెందారు. ఇలా హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం నలుగురిని బలితీసుకోగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం కూడా నగరంలో భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలు నగరవాసులను కంగారు పెడుతున్నాయి. ఈ మేరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం) మరోసారి భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెదురుమదురు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాయలసీమలో అక్కడకక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వివరించింది. పలు జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని

# దాడి కేసులో ఐదుగురు యువకుల అరెస్ట్




తాండూర్ :"సెప్టెంబర్ 16 (సందేశం టైమ్స్): తాండూర్ ఐబీలో పది రోజుల క్రితం జరిగిన తోపులాటలో ఓ వ్యక్తిపై దాడి చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తాండూర్ ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. తాళ్లపల్లి సృజన్ గౌడ్ అనే యువకుడు ఈ నెల 5వ తేదీన రాత్రి తాండూర్ ఐబీ చౌరాస్తాలో కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.ఈ కేసులో సుభద్రా కాలనీకి చెందిన అనిల్, సాయి, రాజు, నరేష్, హరిని అరెస్ట్ చేశామని, నిఖిల్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరిపై రౌడీ షీట్లు తెరువనున్నట్లు వెల్లడించారు.



# క్రీడావార్తలు



## హాంకాంగ్‌పై శ్రీలంక విజయం..

## ఈ 4 జట్లకు డూ ఆర్ డై పరిస్థితి




ఆసియా కప్ 2025లో నిన్న జరిగిన మ్యాచులో శ్రీలంక జట్టు హాంకాంగ్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అంత ఈజీగా కొనసాగలేదు. 150 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక జట్టు ఆటగాళ్లు తడబడ్డారు. ఈ సందర్భంగా శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక తమ జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, టోర్నమెంట్‌లో మరింత మెరుగ్గా ఆడాలని ఆటగాళ్లను కోరారు. ఈ విజయం తమకు ఉపశమనం కలిగించినప్పటికీ, జట్టు ప్రదర్శనలో లోపాలు కనిపించాయని మ్యాచ్ అనంతరం శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నారు. ముఖ్యంగా బౌలింగ్‌లో మొదటి మూడు ఓవర్లలో జట్టు చాలా బలహీనంగా కనిపించిందని, 16వ ఓవర్‌లో కీలక వికెట్లు కోల్పోవడం తప్పిదమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న ఫార్మాట్‌లో ఇలాంటి తప్పులు జరగవచ్చు, కానీ ఇవి పదేపదే జరగకూడదని అసలంక హెచ్చరించారు. జట్టు తమ ప్రదర్శనను సమీక్షించుకోవాలని, మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆయన ఆటగాళ్లకు సూచించారు. మరోవైపు హాంగ్‌కాంగ్ బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూనే, శ్రీలంక బౌలర్లు మొదటి మూడు ఓవర్లలో చాలా దారుణంగా బౌలింగ్ చేశారని విమర్శించారు. హాంకాంగ్ కెప్టెన్ యాసిమ్ ముర్తజా తమ జట్టు పోరాటాన్ని ప్రశంసిస్తూనే, కీలక సమయంలో చేజారిన క్యాచ్‌లు తమ ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మేం 150-160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం, అది సాధించాం. కానీ ఫీల్డింగ్‌లో చేజారిన క్యాచ్‌లు మాకు చాలా దెబ్బతీశాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సూపర్ ఫోర్ దశకు ఇండియా, శ్రీలంక జట్లు చేరాయి. ఇక తర్వాత జరగనున్న పాకిస్తాన్, యూఏఈ.. నాకౌట్ మ్యాచ్. దీనిలో ఎవరు గెలుస్తారో వారు సూపర్ ఫోర్‌కు వెళతారు. ఓడిపోయిన జట్టు టోర్నీ నుంచి తప్పుకుంటుంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే నెట్ రన్ రేట్ ఆధారంగా పాకిస్తాన్ జట్టు ముందుకు వెళ్తుంది. అంటే యూఏఈ తప్పక గెలవాల్సిందే. బంగ్లాదేశ్ %జం% అఫ్గానిస్తాన్ మ్యాచులో కూడా బంగ్లాదేశ్ తప్పక గెలవాలి. ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అఫ్గానిస్తాన్‌కు ఇంకా శ్రీలంకతో ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అఫ్గానిస్తాన్ మ్యాచ్ గెలిస్తే, బంగ్లాదేశ్ కంటే ఎక్కువ పాయింట్లు లభిస్తాయి. అఫ్గానిస్తాన్ రెండు మ్యాచులు ఓడితే అప్పుడు నెట్ రన్ రేట్ ప్రకారం బంగ్లాదేశ్‌కు అవకాశం లభిస్తుంది.

## కరచాలన వివాదం




దుబాయ్: ఆసియా కప్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై విజయానంతరం ఆ జట్టు ఆటగాళ్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయకపోవడం పెద్ద వివాదానికి దారితీసింది. ఈ ఉదంతంపై ఆగ్రహం ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ (జింబాబ్వే)ను ఆ బాధ్యతలనుంచి తప్పించాలని డిమాండ్ చేసింది. లేదంటే ఆసియా కప్‌ను బహిష్కరించాలని పీసీబీ యోచిస్తున్నదనే వార్తలు కూడా వినవస్తున్నాయి. కాగా..టీమిండియా క్రికెటర్లు తమ జట్టుతో కరచాలనం చేయకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన పీసీబీ ఈ విషయంపై ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)తోపాటు ఐసీసీకి కూడా ఫిర్యాదు చేసింది. అయితే..పీసీబీ చీఫ్ మొహిసిన్ నక్వీయే ఏసీసీ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు. అలాగే ఐసీసీకి భారత్‌కు చెందిన జైషా చీఫ్‌గా వ్యవహరిస్తుండడం గమనార్హం. 'క్రికెట్ స్ఫూర్తికి సంబంధించి ఎంసీ సీ నియమావళిని మ్యాచ్ రెఫరీ ఉల్లంఘించాడు. అందువల్ల అతడిపై చర్యలు తీసుకోవాలి' పీసీబీ చీఫ్ నక్వీ ఎక్స్‌లో కోరాడు. అయితే ఆసియా కప్‌తో ఐసీసీకి సంబంధంలేదు. ఇది ఏసీసీ నిర్వహించే టోర్నీ. అలాంటప్పుడు ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కాగా టీమిండియా చర్యకు బదులుగా..మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా బహిష్కరించాడు. పైక్రాఫ్టే సూచించాడు..: భారత కెప్టెన్‌తో కరచాలనం చేయొద్దని టాస్ సమయంలో పాకిస్థాన్ సారథి సల్మాన్ ఆఘాకు పైక్రాఫ్ట్ సూచించినట్టు పీసీబీ ఆరోపించింది. పైక్రాఫ్ట్ ఆదేశం మేరకే ఆటగాళ్ల జాబితాను ఇరుజట్ల కెప్టెన్లు పరస్పరం మార్చుకోలేదని పాక్ మేనేజర్ నవేద్ చీమా ఆరోపించాడు. ఈమేరకు అతడు ఏసీసీకి ఫిర్యాదు చేశాడు. అలాగే మ్యాచ్ తర్వాత తమ క్రికెటర్లతో భారత ఆటగాళ్లు కరచాలనం చేయకపోవడం క్రీడా స్ఫూర్తికి విరుద్ధమంటూ మరో ఫిర్యాదునూ ఏసీసీకి పాకిస్థాన్ మేనేజర్ చేశాడు. 'ప్రత్యర్థి జట్టుతో కరచాలనం చేయకూడదని ముందుగానే నిర్ణయం తీసుకున్నాం. మేం వారికి సరైన సమాధానమే ఇచ్చాం' అని మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో అడిగిన ప్రశ్నకు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ బదులిచ్చాడు. పాకిస్థాన్‌కు చెందిన మొహిసిన్ నక్వీ ఈనెల 28న జరిగే ఫైనల్ అనంతరం బహుమతి ప్రదాన వేదికమీద ఉంటారు. ఒకవేళ టీమిండియా ఫైనల్‌కు చేరితే మొహిసిన్ నక్వీతో కలసి మన ఆటగాళ్లు వేదికను పంచుకోవాల్సివుంటుంది. మన టీమ్ గెలిస్తే ఏసీసీ చైర్మన్‌గా విజేత జట్టుకు నక్వీయే ట్రోఫీ ప్రదానం చేయాల్సివుంది. అదే జరిగితే భారత్ నక్వీతో కలిసి వేదికను పంచుకోబోదని అంటున్నారు.

## తప్పేమీ చేయలేదు.. షేక్ హ్యాండ్ కాంట్రవర్సీపై

## తొలిసారిగా స్పందించిన బీసీసీఐ

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడం వివాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ అధికారి ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి జట్టు సభ్యులతో కరచాలనం చేయాలన్న తప్పనిసరి నిబంధన ఏదీ లేదని స్పష్టం చేశారు. అది కేవలం ఆనవాయితీగా వస్తున్న సుహృద్భావ చర్య మాత్రమేనని అన్నారు %'మీరు రూల్ బుక్ కనుక చూస్తే.. ప్రత్యర్థి జట్టుతో కరచాలనంపై ఎలాంటి నిబంధన ఉండదు. అది కేవలం జట్ల మధ్య సుహృద్భావ చర్య మాత్రమే. ఆనవాయితీగా భావించొచ్చు. కరచాలనం చేయాలన్నది ప్రపంచవ్యాప్తంగా అన్ని క్రీడల్లో అనుసరించే చట్టం ఏమీ కాదు. మరి ఇలా ప్రత్యేక చట్టం ఏదీ లేనప్పుడు భారత క్రికెటర్లు పాక్ క్రీడాకారులతో కరచాలనం చేయాల్సిన అవసరం ఏమీ లేదు. పాక్‌తో ఉద్రిక్తతల నడుమ షేక్ హ్యాండ్ చేయాల్సిన అవసరం లేదు' అని సదరు అధికారి పేర్కొన్నారు అయితే, పాక్ మాత్రం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. కరచాలనం వదన్న భారత క్రీడాకారుల అభిమతాన్ని పాక్ జట్టుకు తెలియజేసి మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని పేర్కొంది. ఆయనపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. యాండీని తొలగించాలని ఐసీసీని కోరింది. ఆయన తీరు ఐసీసీ నిబంధనలకు, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. తమ డిమాండ్స్ నెరవేరకపోతే టోర్నీ నుంచి తప్పుకుంటామని




కూడా హెచ్చరించింది ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సభ్యులు పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు ముభావంగా ఉన్నారు. మ్యాచ్ గెలిచిన తరువాత కూడా భారత ప్లేయర్లు పాక్ క్రికెటర్లతో చేయి కలపలేదు. మౌనంగా మైదానాన్ని వీడాక తమలో తామే సెలబ్రేట్ చేసుకున్నారు.

## ప్లేయర్ ఆఫ్ ద మంత్ సిరాజ్

దుబాయ్: భారత పేసర్ మహ్మద్ సిరాజ్ ఆగస్టు మాసానికిగాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా ఎంపికయ్యాడు. వాస్తవానికి ఆగస్టు నెలలో అతను ఒక్క టెస్టే ఆడాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోని ఆఖరిదైన ఐదో టెస్టులో సిరాజ్ ఏకంగా 9 వికెట్లు పడగొట్టి భారత్‌ను గెలిపించాడు. తద్వారా సిరీస్ కూడా 2-2తో సమమైంది. ఈ అద్భుత ప్రదర్శనతో అతడు న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ, వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్‌ను వెనక్కి




నెట్టి పురస్కారం అందుకున్నాడు. అటు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉందని సిరాజ్ తెలిపాడు.

## ఆసియా కప్ మ్యాచ్ రెఫరీని తప్పించాలంటున్న పీసీబీ..

## ఐసీసీ తిరస్కరించే ఛాన్స్



ఇంటర్నెట్ డెస్క్: ఆదివారం జరిగిన ఆసియా కప్ మ్యాచ్‌లో టీమిండియా క్రీడాకారులు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడం వివాదంగా మారింది. ఇరు జట్ల ప్లేయర్లు కరచాలనం చేసుకోవద్దని టాస్ సమయంలో రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ సూచించడంపై పాక్ క్రికెట్ బోర్డు ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఆయనను తప్పించాలని కూడా ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. అయితే, పాక్ అభ్యర్థనను ఐసీసీ తోసిపుచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇలాంటి అభ్యర్థనలను ఐసీసీ అస్సలు ఖాతరు చేయబోదని సమాచారం. ఈ విషయంలో ఐసీసీ తన నిర్ణయాన్ని ఇంకా ప్రకటించినప్పటికీ రెఫరీకీ అండగా కచ్చితంగా నిలుస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి కరచాలనాలు వద్దన్న భారత క్రీడాకారుల అభిమాతాన్ని పాక్ జట్టుకు యాండీ పైక్రాఫ్ట్ చేయరవేయడంపై పాక్ క్రికెట్ బోర్డు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆయన క్రీడానియమావళిని పాటించలేదని పేర్కొంది. పైక్రాఫ్ట్ తీరు క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని కూడా పేర్కొంది. ఆసియా కప్ మ్యాచ్ రెఫరీగా ఆయనను తక్షణం తప్పించాలని ఐసీసీకి పీసీబీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని పీసీబీ ఛైర్మన్ మొహిసిన్ నఖ్వీ సోమవారం తెలిపారు. పైక్రాఫ్ట్‌ను తొలగించకుంటే తాము ఈ టోర్నీ నుంచి తప్పుకుంటామని కూడా తేల్చి చెప్పారు. కానీ ఐసీసీ మాత్రం పైక్రాఫ్ట్‌కు మద్దతుగా ఉండే అవకాశాలు ఎక్కువని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇలాంటి అభ్యర్థనలను ఐసీసీ అంగీకరించదని వెల్లడించాయి %మరోవైపు, పాక్ క్రికెటర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడాన్ని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సమర్థించుకున్నాడు. ఈ నిర్ణయాన్ని ముందే తీసుకున్నామని అన్నారు. వారికి సరైన సమాధానమే ఇచ్చామని కామెంట్ చేశారు. ఇక ఆసియా కప్ ఫైనల్స్ తరువాత జరిగే బహుమతి ప్రదాన కార్యక్రమంలో పీసీబీ చీఫ్ మొహిసిన్ నఖ్వీ కూడా పాల్గొంటారు. గెలిచిన టీమ్‌కు ఆయన ట్రోఫీని ప్రదానం చేస్తారు.

## డుప్లాంటిస్ 14వసారి




టోక్యో: స్వీడన్ పోల్‌వాల్ట్ స్టార్ అర్మాండ్ డుప్లాంటిస్ 14వ సారి ప్రపంచ రికార్డును తిరగరాశాడు. వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సలో సోమవారం జరిగిన పురుషుల పోల్‌వాల్ట్ ఈవెంట్‌లో డుప్లాంటిస్ మూడో, ఆఖరి ప్రయత్నంలో 6.30 మీటర్ల ఎత్తు దూకి మూడోసారి వరల్డ్ టైటిల్‌ను సొంతం చేసుకొన్నాడు. ఈ క్రమంలో హంగేరిలో జరిగిన ఈవెంట్‌లో తన రికార్డు 6.29 మీటర్లను అధిగమించాడు. సోవియట్ యూనియన్ మాజీ పోల్‌వాల్టర్ సెర్గీ బుబ్కా 13 సార్లు ప్రపంచ రికార్డును తిరగరాశాడు. ఇప్పుడు డుప్లాంటిస్ అతడిని అధిగమించాడు.

మారథాన్‌లో ఫొటో ఫినిష్..: పురుషుల మారథాన్‌లో 100 మీ. తరహా ఫొటో ఫినిష్ ఔరా అనిపించింది. 42.195 కిలోమీటర్ల రేస్‌లో అల్ఫాన్సో ఫెలిక్స్ శింబు (టాంజానియా) 0.05 సెకన్ల తేడాతో స్వర్ణం ఎగరేసుకుపోయాడు. పెట్రోస్ (జర్మనీ-2 గంటల 09:48 సె) రజతం, అవాని (ఇటలీ-2:09:53) కాంస్యం దక్కించుకొన్నారు.

శ్రీశంకర్, తేజస్, పారుల్ విఫలం: భారత అథ్లెట్లు తీవ్రంగా నిరాశపర్చారు. లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. 3000 మీ. స్టీపుల్ ఛేజ్‌లో పారుల్ చౌదరి, అంకిత హీట్స్‌లోనే వెనుదిరగ్గా..110మీ. హర్డిల్స్‌లో తేజస్ షిర్సే సెమీసకు క్వాలిఫై కాలేకపోయాడు.

# బిజినెస్



## స్విగ్గీ, జొమాటో యూజర్లకు షాక్.. సెప్టెంబర్ 22 నుంచి పెరగనున్న ధరలు..




ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసేవారికి బ్యాడ్ న్యూస్. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి వారిపై అదనపు భారం పడనుంది. స్విగ్గీ, జొమాటో ఫుడ్ డెలివరీ సంస్థల ద్వారా ఆహారం తెప్పించుకోవడం మరింత ఖరీదు కానుంది. డెలివరీ ఛార్జీలపై ప్రభుత్వం కొత్తగా 18 శాతం జీఎస్టీ విధించడమే ఇందుకు కారణం. ఈ కొత్త నిబంధన సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. దీంతో వినియోగదారుల జేబుపై అదనపు భారం పడటం ఖాయంగా కనిపిస్తోంది పండుగల సందర్భంగా ఇప్పటికే జొమాటో, స్విగ్గీ వంటి సంస్థలు ఛార్జీలను పెంచాయి దీనికి తోడు సెప్టెంబర్ 22 నుంచి 18 శాతం జీఎస్టీ కూడా వర్తిస్తుండడంతో వినియోగదారులపై అదనపు భారం తప్పదు. సాధారణంగా ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లకు సంబంధించి రెండు రకాల పన్నులు వర్తిస్తాయి. ఒకటి ఆర్డర్ చేసే ఆహారంపై కాగా, మరొకటి డెలివరీకి సంబంధించినది. ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మీద ఐదు శాతం పన్ను ఉంది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి ఆ పన్ను 18 శాతానికి పెరగబోతోంది %పెరిగే ఆ పన్నును వినియోగదారుల నుంచే సదరు ప్లాట్‌ఫామ్‌లు వసూలు చేస్తాయి . ఎంపిక చేసిన మార్కెట్లలో స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజుగా రూ.15 వసూలు చేస్తోంది. జొమాటో కూడా ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.12.50 (జీఎస్టీ మినహాయించి)కి పెంచింది . ఇక, సెప్టెంబర్ 22 నుంచి వినియోగదారులు ప్లాట్‌ఫామ్ ఫీజుగా మరో ఐదారు రూపాయలను ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది.

## బంగారంపై పెట్టుబడి చేయాలా వద్దా.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే




బంగారం అంటే సిరిసంపదకు ప్రతీక మాత్రమే కాదు. పెట్టుబడి రూపంగా కూడా చాలామందికి ఉపయోగపడుతుంది. పండుగలు, వివాహాలు, ప్రత్యేక సందర్భాల్లో ధరిస్తే ఆకర్షణగా మారే బంగారం, ఆర్థిక భవిష్యత్తుకు సంపదగా మారుతోంది. నేటి పరిస్థితే చూస్తే, మార్కెట్‌లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు పైపైకి చేరుతున్నాయి. %అంతర్జాతీయ ప్రభావాలు, డాలర్ మారకం విలువ, స్థానిక డిమాండ్ వంటి అనేక అంశాలు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడి చేసేందుకు చూస్తున్నవారు తాజా ధరలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బంగారం ధర ఎంత ఉంది? గతంతో పోల్చితే ధరల పెరుగుదల ఎలా ఉన్నాయనే విషయాలను ఇప్పుడు చూద్దాం. సెప్టెంబర్ 16, 2025న మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్(%వీజశ%)లో బంగారం ధరలు కొంచెం పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ సెప్టెంబర్ 17న తీసుకోబోయే ద్రవ్య విధాన నిర్ణయంపై అందరి ఫోకస్ ఉంది. డాలర్ విలువ తగ్గడం, ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల (%ఎజూం%) వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు బంగారం ధరలకు సపోర్ట్ చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధర %వి%3,686.12కి చేరింది. ఇది మునుపటి రోజుకు 0.18 శాతం పెరుగుదల. బంగారం అక్టోబర్ ఫ్యూచర్స్: ఉదయం 9:50 గంటల సమయంలో 10 గ్రాములకు రూ.1,10,229 వద్ద 0.05 శాతం పెరుగుదల. వెండి డిసెంబర్ ఫ్యూచర్స్: కిలోగ్రాముకు రూ.1,29,630 వద్ద 0.16 శాతం పెరుగుదల. ఫెడ్ రేటు తగ్గింపులు, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, టారిఫ్‌లకు సంబంధించిన అనిశ్చితుల కారణంగా బంగారం ధరలు కొత్త గరిష్టాలకు చేరే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి క్రమంలో ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి, దీర్ఘకాలంలో లాభాలు పొందే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## నేడు భారత్, అమెరికా వాణిజ్య చర్చలు..సుంకాల ఒప్పందం కుదిరేనా

%భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ఈరోజు మళ్లీ చర్చలు జరగనున్నాయి. ఈ సారి న్యూఢిల్లీలో మంగళవారం రోజంతా దీనిపై చర్చ జరగనుంది. అమెరికా భారత వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాలు విధించిన తర్వాత ఈ సమావేశం కీలకంగా మారింది. అమెరికా నుంచి బ్రెండన్ లించ్ ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు. ఇతను సౌత్ ఆసియా, సెంట్రల్ ఆసియాలో 15 దేశాలతో అమెరికా వాణిజ్య విధానాలను చూసుకుంటారు. భారత్ తరపున సీనియర్ కామర్స్ మినిస్ట్రీ అధికారి రాజేష్ అగర్వాల్ పాల్గొంటున్నారు. ఇవి ఆరో రౌండ్ చర్చలు కాదు, కానీ భారత్-అమెరికా మధ్య ఒప్పందం ఎలా కుదుర్చుకోవచ్చో చూడటానికి ఒక ముఖ్యమైన సమావేశమని అగర్వాల్ సోమవారం అన్నారు. గతంలో ఇరు దేశాల మధ్య ఐదు రౌండ్‌ల చర్చలు జరిగాయి. ఆరో రౌండ్ ఆగస్ట్ 25-29 మధ్య జరగాల్సి ఉండగా, అమెరికా సుంకాల విధానం కారణంగా అది వాయిదా పడింది. అయితే ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు. మోదీ ఈ చర్చలు రెండు దేశాల మధ్య అపారమైన అవకాశాలను తెరవగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని వారాలుగా ట్రంప్ విధానాల వల్ల కొంత టెన్షన్ నడిచినా, ఇప్పుడు రిలేషన్స్ కాస్త స్మూత్ అవుతున్నాయి. ట్రంప్ రెండోసారి మోదీని




పొగడటం, బాండింగ్‌ను స్ట్రాంగ్ చేయాలని చెప్పడం చూస్తే, రెండు దేశాలూ కీలక ఒప్పందం కోసం ఆసక్తిగా ఉన్నాయని అర్థమవుతోంది. అమెరికా భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50 శాతం సుంకాలు విధించింది. అందులో 25 శాతం సుంకం మనం రష్యా నుంచి కొనే చమురు వల్ల వచ్చింది. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల్లో విధించిన అత్యధిక సుంకాల్లో ఒకటి. భారత్ ఈ చర్యను అన్యాయం, అసమంజసమని విమర్శించింది. రష్యా నుంచి చమురు కొనడం వెనుక మన దేశ ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని భారత్ చెబుతోంది.

## గుడ్ న్యూస్, ఐటీఆర్ గడువు పొడిగింపు..ఎప్పటివరకు ఉందంటే..




ఐటీఆర్ ఫైల్ చేసే వారికి ఊరట కలిగించే వార్త వచ్చేసింది. అసలు గడువు నిన్న అర్ధరాత్రితో అయిపోయేదే. కానీ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ( మరో అవకాశం కల్పించింది. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి ఆదాయపు పన్ను రిటర్న్ (%×ు=%) దాఖలు గడువు తేదీని మరో రోజు పొడిగిస్తూ సెప్టెంబర్ 15 నుంచి సెప్టెంబర్ 16, 2025 వరకు పెంచామని అధికారికంగా ప్రకటించింది. %ఇది ముఖ్యంగా చివరి నిమిషంలో రిటర్న్ ఫైల్ చేయాలనుకునే వారికి మంచి అవకాశమని చెప్పవచ్చు. ఇంకా దాఖలు చేయని వారు గడువు ముగిసేలోగా.. అంటే ఈరోజు అర్ధరాత్రి 12 గంటలలోపు తగిన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుని ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. చివరి క్షణాల్లో జాప్యం చేయకుండా, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సంవత్సరం ఐటీఆర్ ఫైలింగ్‌లో కొత్త రికార్డ్ వెలుగులోకి వచ్చింది. సెప్టెంబర్ 15, 2025 నాటికి 7.3 కోట్లకు పైగా ఐటీఆర్‌లు ఫైల్ అయ్యాయి. ఇది గత సంవత్సరం 7.28 కోట్ల రికార్డును బీట్ చేసింది. ఈ విజయానికి కారణం పన్ను చెల్లింపుదారులు, ప్రొఫెషనల్స్ సకాలంలో రిటర్న్‌లు సమర్పించడం. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను విభాగం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పన్ను చెల్లింపుదారులకు ధన్యవాదాలు తెలియజేసింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో సమస్యలు ఎదురైనప్పుడు, ఐటీ విభాగం సోమవారం సాయంత్రం బ్రౌజర్ సెట్టింగ్‌లను సరిచేసే మార్గదర్శకాలను విడుదల చేసింది. కొంతమంది ఈ సూచనలు పాటించినప్పటికీ సమస్యలు కొనసాగాయని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, ఐటీ విభాగం పోర్టల్‌ను మెరుగుపరచడానికి నిర్వహణ పనులు చేపట్టింది.

## ఏటీఎమ్ మెషీన్‌లో డబ్బు ఇరుక్కుపోయినప్పుడు ఏం చేయాలంటే..




ఇంటర్నెట్ డెస్క్: ఏటీఎమ్‌లో డబ్బు ఇరుక్కుపోవడమనే సమస్యను చాలా మంది ఏదోక సందర్భంలో ఎదుర్కొనే ఉంటారు. సాంకేతిక సమస్య లేదా ఇతర కారణాల వల్ల అప్పుడప్పుడూ ఇలా జరిగే అవకాశం ఉంది. ఇలా ఇరుక్కున్న డబ్బును బయటకు లాగడం కష్టంగా మారుతుంది. దీంతో, ఏం చేయాలో పాలుపోక జనాలు తెగ ఇబ్బంది పడుతుంటారు. కొన్ని సందర్భాల్లో విత్‌డ్రా చేసుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని మెషీన్‌లు ఇస్తుంటాయి. మిగతాది లోపలే ఇరుక్కుపోతుంటుంది. సర్వర్ సమస్యలో లేదా ఏటీఎమ్‌లో సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు ఇలా జరుగుతుంటుంది. అయితే, ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని అనుభవజ్ఞులు చెబుతున్నారు (%నిపుణులు చెప్పే దాని ప్రకారం, ఏటీఎమ్‌లో నోట్లు ఇరుక్కుపోయినప్పుడు వాటిని బలవంతంగా బయటకు లాగే ప్రయత్నం చేయకూడదు. నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయేమో వేచి చూడాలి. రెండు మూడు నిమిషాలు ఆగాలి. చాలా సందర్భాల్లో కొన్ని నిమిషాల తరువాత కెరెన్సీ నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయి. కాబట్టి, టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఉండాలి. నోట్లు బయటకు రాని పక్షంలో బ్యాంకులు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినట్టుగా పరిగణించి డబ్బును మళ్లీ కస్టమర్ అకౌంట్‌కు 24 గంటల్లో బదిలీ చేస్తాయి. అకౌంట్‌లో డబ్బు కట్ అయినా మెషీన్ నుంచి నోట్లు బయటకు రాని సందర్భాల్లో ముందుగా ట్రాన్సాక్షన్ రిసీట్‌ను జాగ్రత్తగా పెట్టుకోవాలి (రిసీట్ లేని సందర్భాల్లో బ్యాంకు నుంచి వచ్చే ఎస్ఎమ్ఎస్ లేదా బ్యాంట్ స్టేట్‌మెంట్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిన 24 గంటల్లోపు డబ్బు అకౌంట్‌లో పడకపోతే వెంటనే బ్యాంకు కస్టమర్ సర్వీసును సంప్రదించాలి. ఏటీఎమ్ లొకేషన్, అది ఏ బ్యాంకుకు చెందినదీ, విత్ డ్రా చేసిన తేదీ, సమయం, ట్రాన్సాక్షన్ ఐడీ వంటి వివరాలు ఇవ్వాలి. డబ్బు ఇలా ఇరుక్కుపోయిన సందర్భాల్లో ఏటీఎమ్ మెషీన్ మానిటర్ స్క్రీన్‌పై ఉన్న మెసేజ్‌ను ఫొటో తీసుకోవాలని కూడా అనుభవజ్ఞులు చెబుతున్నారు. ఇక కస్టమర్ కేర్ ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే వెంటనే సమీపంలోని బ్యాంకు బ్రాంచ్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి. బ్యాంకు అధికారిక వెబ్ సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. ఇలాంటప్పుడు కంప్లెయింట్ నెంబర్‌ను గుర్తుంచుకోవాలి. నిపుణులు చెప్పేదాని ప్రకారం, ఇలాంటి సమస్యలన్నీ గరిష్ఠంగా 10 రోజుల్లోపు పరిష్కారం అవుతాయి %సమస్యలు ఎదురైనప్పుడు ఏటీఎమ్‌ను సొంతంగా రిపేర్ చేసే ప్రయత్నం చట్ట విరుద్ధమన్న విషయం అస్సలు మర్చిపోకూడదు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006